మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శుక్రవారం । 22 । సెప్టెంబర్ । 2023 । పేజీలు : 8



కూలం పేరుతో దూషిస్తే అట్రాసిటీ కేసులు నమోదు

జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



7 లో




# హుస్నాబాద్‌లో కన్ఫ్యూజన్



- రెండుగా చీలిన 'హస్తం'
- కాంగ్రెస్ అభ్యర్థి పై అయోమయం
- పోటీలో ఉండేది తానేనంటున్న పొన్నం
- నాకే టికెట్ అంటున్న అల్గిరెడ్డి
- సందిగ్ధంలో కార్యకర్తలు

హుస్నాబాద్,సెప్టెంబర్ 21,(మనం న్యూస్).....

కర్ణాటకలో గెలుపు జోష్...తుక్కుగూడ విజయభేరి సభతో దూకుడుగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్‌కు అంతర్గత విభేదాలు వెనక్కి లాగుతున్నాయి. ఎలాగైనా రాష్ట్రంలో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ అధిష్టానం ప్రణాళికలు రూపొందిస్తుంటే నియోజకవర్గ స్థాయిలో మాత్రం నేతల కుమ్ములాటలు పార్టీ అగ్రనేతలకు చికాకు పుట్టిస్తున్నాయి. హుస్నాబాద్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తేలకపోవడంతో కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఇక్కడ అధికార బీఆర్ఎస్ ఇప్పటికే తన అభ్యర్థిని ఖరారు చేసింది. కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో మాత్రం సస్పెన్స్ కొనసాగుతున్నది. హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి మిగతా 2లో..

# అభిమాన నేతతోనే

-ఇంట్లో ఓట్లన్నీ హరీష్‌కే

-ఫ్లెక్సీ కట్టిమరీ ప్రకటన

-వినూత్నంగా చాంద్ ప్రయోగం

సిద్దిపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్ ప్రతినిధిః అభిమాన నాయకులవి సందర్భానుసారం ఫ్లెక్సీలు కట్టడం, మరికొంతమందైతే పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలు ఇచ్చి తమ అభిమానాన్ని చాటుకుంటుంటారు. మరికొంత మందైతే అభిమాన నాయకుడి జన్మదినం రోజున అన్నదానాలు పిల్లలకు దుస్తుల వంటివి పంపిణీ చేయడం పరిపాటిగా చూస్తుంటాం. అయితే ఐదేళ్లపాటు కంటికి రెప్పలా చూసుకునే జననేతకు అండగా ఉండాలన్న ఆలచనలో నుండే సిద్దిపేట పట్టణంలోని 20వ వార్డుకు చెందిన మహమ్మద్ ఛాంద్ రాబోయే ఎన్నికల్లో మా ఓట్లన్నీ మంత్రి హరీష్‌రావుకే అంటూ ఏకంగా ఫ్లెక్సీ కట్టిమరీ జై కొట్టారు. నాయకులంటే ఎన్నికలోచ్చినప్పుడే ముందుకు వస్తుంటారని, హరీష్‌రావు మాత్రం ఇందుకు భిన్నంగా ఐదేండ్లు



అండగా ఉంటూ ఎన్నికలప్పుడే పార్టీ అప్పజెప్పిన బాధ్యతల దృష్ట్యా ఇతర నియోజకవర్గాల్లో ప్రచారానికి వెళ్తుంటారు. ప్రతి సందర్భంలో వెంట ఉంటే హరీష్‌రావుకు అంతకంతకూ ప్రతి ఎన్నికల్లో మెజారీ మిగతా 2లో..



# హుస్నాబాద్‌లో కన్ఫ్యూజన్

మొదటి పేజీ తరువాయి..

ప్రవీణ్‌రెడ్డిలు కలిసి ప్రచారం కొనసాగించినప్పటికి ఇటీవల నిర్వహించిన ప్రచారంలో అంతర్గత విభేదాలు భగ్గుమన్నాయి. దీంతో కార్యకర్తలు మరింత గందరగోళానికి గురవుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా వెలువడనున్న నేపథ్యంలో ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌ను సీఎం కేసీఆర్ ప్రకటించిన విషయం విధితమే. బీజేపీ అభ్యర్థుల తొలి జాబితాను కూడా త్వరలోను పప్రకటించనున్నారు. కాంగ్రెస్ తొలి జాబితాను ప్రకటించబోతున్నప్పటికి హుస్నాబాద్ స్థానాన్ని సస్పెన్స్‌లో పెట్టినట్లు సమాచారం. ఇటీవల అంతర్గత విభేధాలతో పొన్నం వర్గం, అల్గిరెడ్డి వర్గం నాయకులు కొట్లాడుకున్న తర్వాత కాంగ్రెస్ నాయకులెవరూ మళ్లీ ఎటువంటి కార్యక్రమాలు నిర్వహించలేదు.

**పొన్నంకే మొగ్గు.......**గత కొన్ని నెలల నుండి పొన్నం ప్రభాకర్ ఎంపీగానే పోటీ చేస్తారని జరిగిన ప్రచారానికి ఆయన స్వస్తి పలికారు. ఇటీవల హుస్నాబాద్ కేంద్రానికి తన మకాం మార్చుకోని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి ఇక్కడే కుటుంబ సమేతంగా నివాసముంటూ అన్ని కార్యక్రమాలు ఇక్కడి నుండే చేపడుతున్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ గ్యారంటీ పథకాల పై ఇంటింటి ప్రచారం పొన్నం మొదలుపెట్టారు. పార్లమెంట్ పరిధిలో రెండు బీసీ స్థానాలకు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని రాహుల్ గాంధీ చెప్పడంతో కొంత లాభం మాత్రం పొన్నంకే జరిగే అవకాశం ఉంది. రాష్ట్రంలో అగ్రనేత, బీసీ నాయకుడు అవ్వడంతో ఈ సారి పొన్నంకే టికెట్ వచ్చే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు.

**అల్గిరెడ్డి విస్తృత పర్యటనలు........**

పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న...గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం చేపట్టి ఇప్పటికే సుమారు 80 గ్రామాలు మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి పర్యటించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేసే సంక్షేమ పథకాలను గడప



గడపకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి ప్రజలకు వివరించారు. మొన్న నిర్వహించిన విజయభేరి సభకు సైతం ప్రవీణ్‌రెడ్డి వర్గం, పొన్నం వర్గం వేర్వేరుగానే జనసమీకరణతో విజయభేరికి తరలివెళ్లడంతో కార్యకర్తలు ఎవరి వెంట వెళ్లాలని అయోమయంలో పడ్డారు. ఇరు వర్గాలు కలిసి కొన్ని రోజులైతే ప్రచారం చేసారు. అంతర్గత విభేధాలు ఏర్పడినప్పటి నుండి ఏ నేత ఎటువంటి కార్యక్రమాలు చేపట్టడంలేదు. టికెట్ ఏవరికి వస్తదో అభ్యర్థిగా ఏవరిని ప్రకటిస్తారో ఇరు వర్గాలు కలిసి పని చేస్తారా లేదో వేచి చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

## విద్యార్థిని అదృశ్యం



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః సిద్దిపేట శాంతి నగర్ కాలనీకి చెందిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న వెన్నెల శృతి (20) అనే విద్యార్థిని కనిపించడం లేదని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకార వెన్నెల శృతి చదువుతున్న పొన్నాల సమీపంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వద్ద వెన్నెల శృతిని తండ్రి భాస్కర్ ఈనెల 20న ఉదయం 9 గంటలకు వదిలివెళ్లాడు. సాయంత్రం సమయంలో కూతురు ఇంటికి రాకపోవడంతో ఆచూకీ కోసం కళాశాలకు వెళ్లి వివరాలు సేకరించగా విద్యార్థిని కళాశాలకు హాజరు కాలేదని అక్కడి సిబ్బంది చెప్పడంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా లభించలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా గత కొంతకాలంగా సంజయ్‌రెడ్డి అనే వ్యక్తితో ఇన్‌స్టాగ్రామ్‌లో చాటింగ్ చేస్తుందని, అతడి పైనే పూర్తి అనుమానం ఉందని ఫిర్యాదులో అమ్మాయి తండి పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు. భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చే సి దర్యాప్తు చేస్తున్నట్లు త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో అల్పాహారం



కొమురవెల్లి, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని గౌరీనగర్ కాలనీలో బతుకమ్మ బండ వద్ద గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మండపం వద్ద అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు అందుకొని అల్పాహారం తీసుకున్నారు. అల్పాహారం ఈ రోజు దాతలుగా కొడిత్యాల అంయ్య, ఎక్కలదేవి మహేష్, స్వామి, శ్రీనివాస్, మధు, హరి పాల్గొని అల్పాహారం కార్యక్రమం నిర్వహించారు. వారందరికీ భగవింతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు.

## నిరుపేదల ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్

## సర్పంచ్ యాద లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః నిరుపేద కటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడిలా నిలుస్తున్నారని, సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని సర్పంచ్ యాదలక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన కేశపురం వనజ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా అధిక ఖర్చుల నిమిత్తం సర్పంచ్ యాద లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసి వైస్ ఛైర్న్ రామచల్ల ఉపేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సీఎంఆర్ఎఫ్ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.12 వేలు మంజూరైన చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. సీఎం సహాయనిధికి సహకరించిన సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి ప్రభాకర్‌రెడ్డిలతోపాటు తదితరులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## బాధిత కుటుంబాలకు డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య పరామర్శ



మిరుదొడ్డి, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః మండల పరిధిలోని బాధిత కుటుంబాలకు డిసిసిబి డైరెక్టర్ బక్కి వెంకటయ్య గురువారం పరామర్శించి ఓదార్చారు. కుంట చంద్రయ్య , బొల్లు దుబ్బయ్య, ఇస్తారి ఎల్లయ్య కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించిన తన మానవత్వం



చాటుకున్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూంపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించి వారితో ఉన్న సత్సంబంధాన్ని వారి కుటుంబ సభ్యులతో గుర్తు చేసుకున్నారు. కుంట చంద్రయ్య బొల్లు దుబ్బయ్య, ఇస్తారి ఎల్లయ్య కుటుంబీకులను పరామర్శించి తాను ఎవారికి అన్ని వేళలా అండగా ఉంటానన్నారు. బక్కి వెంకటయ్యతోపాటు గ్రామ కమిటీ అధ్యక్షులు అయితం శ్రీనివాస్, వార్డు సభ్యులు బొల్లు స్వామి, సుక్క నర్సయ్య, కుంట స్వామితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## అభిమాన నేతతోనే

మొదటి పేజీ తరువాయి..

ట పెరుగుతూ వస్తున్న విషయం తెలిసిందే. గత ఎన్నికల్లోనూ మా ఓటు హరీష్ రావుకే అంటూ ఇంటి గేట్లకు ప్లకార్డులు కట్టారు. అయితే పట్టణంలోని 20వ వార్డుకుచెందిన మహమ్మద్ చాంద్ ఇంకా ఎన్నికల నోటిఫికేషన్ రానే రాలేదు. అయినప్పటికీ అందరి కంటే ముందుగానే తమ ఇంట్లో ఉన్న ఓట్లన్నీ హరీష్‌రావుకే... ఇతర పార్టీల వారెవరూ ఓటు అడగవద్దంటూ ఫ్లెక్సీ కట్టిమరీ తన అభిమానాన్ని చాటుకున్నాడు. చాంద్ తన ఇంటికి కట్టినఫ్లెక్సీని చూసి వారెవ్వా.. చాంద్.. నీ ఆలోచన వేరే లెవల్ అంటూ పొగడ్తలతో ముంచెత్తారు.

**–కేవైసీ నమోదుకు ప్రత్యేక శిభిరం**

ఆరోగ్య శ్రీ కార్డు పొందేందుకు నమోదు చేసుకునేందుకు గాను ప్రత్యేక శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు బిఆర్ఎస్ 20వ వార్డు ప్రెసిడెంట్ మహమ్మద్ చాంద్ తెలిపారు. ఆరోగ్యశ్రీ కార్డు పొందేందుకు కేవైసీ నమోదు కోసం ఆన్‌లైన్ సెంటర్ల వద్ద ప్రజల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఉచితంగానే కేవైసీ నమోదు కోసం స్థానిక వార్డులోనే ప్రత్యేక శిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల పాటు ఉచిత శిభిరం అందుబాటులో ఉంటుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



# పోస్టింగ్ ఎక్కడో... డ్యూటీ హుస్నాబాద్‌లో

- రోగులకు గ్లూకోజ్ పెడుతున్న స్వీపర్లు
- బయోమెట్రిక్, సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్










హుస్నాబాద్,సెప్టెంబర్ 21,(మనం న్యూస్)ః పోస్టింగ్ ఎక్కడో...కానీ డ్యూటీ మాత్రం హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో చేస్తున్నాడని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు గడిపే మల్లేశ్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వారం రోజుల నుండి డా.శివకుమార్ పోస్టింగ్ ఎక్కడో తెలియదు కానీ ఇక్కడి పోస్టింగ్ ఉన్న డాక్టర్లు అతనికి జీతం ఇచ్చి మరీ హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో పని చేపిస్తున్నారని ఆయన విమర్శించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందడంతో హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో అసౌకర్యాలు నెలకొన్నాయి అన్నారు. సర్కార్ వైద్యం కోసం వచ్చిన రోగులకు వైద్యులు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మండిపడ్డారు. ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు సొంత జిల్లాలోనే ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి ఇలా ఉంటే రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రుల పరిస్థితి ఎలా ఉందో ఊహించుకోవచ్చు అన్నారు. ఓపిలో ఒక్కరే డాక్టర్ చూడటం రోగులు లైన్ కట్టడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. రోగులకు కనీసం కుర్చీలు కూడా ఏర్పాటు చేయరా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజావాణిలో ప్రభుత్వాసుపత్రి అధికారుల తీరు పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని కానీ డిసిహెచ్ అధికారి మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. జ్వరమొచ్చి ఆసుపత్రికి వస్తే రక్త, మూత్ర పరీక్షల చేస్తే రిపోర్టుల కోసం రెండు, మూడు రోజులు వేచి చూడాల్సి పరిస్థితి ఉందన్నారు. రిపోర్టులు వచ్చే వరకు రెండు, మూడు రోజులు పడితే రోగికి ఏమి వైద్యం అందించాలో, వచ్చింది ఏమి రోగమో తెలుసుకోవడం కష్టమవుతుందన్నారు. త్వరితగతిన రిపోర్టులు వచ్చే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేసారు. హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రిలో వెంటనే బయోమెట్రిక్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. అధికారులు అలసత్వం వీడకపోయిన సూపరింటెండెంట్ తీరు మారకపోయినా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అందోళనలు చేపడుతామని ఆయన హెచ్చరించారు.

# జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాములాంటిది

## ఫ్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు



కోహెడ,సెప్టెంబర్ 21,(మనం న్యూస్)ః జర్నలిస్టుల వృత్తి కత్తిమీద సాములాంటిదని సింగిల్ విండో చైర్మన్ పేర్యాల దేవేందర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని ఆయన నివాసంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్‌క్లబ్- కోహెడ (రి.నెం.640/2019) సభ్యులు ఆయనను కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు జర్నలిస్టులు శాలువతో సత్కరించారు.ఆనంతరం ప్రెస్‌క్లబ్ కోహెడ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి ప్రతి ఒక్కరిని శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ ఉద్యమంలో, నేడు తెలంగాణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టులకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటారని ఆయన తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల పాత్ర ఎనలేనిదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టులు కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ కోహెడ అధ్యక్షుడు తలారి అశోక్, ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులు మంద రమేశ్, పొన్నాల సంజీవ్, వెల్పుల సంపత్, పలుమారు సంతోష్, సహాయ కార్యదర్శి పొన్నాల రవీందర్, మీడియా కన్వీనర్ వెల్పుల శ్యాముల్, తదితరులున్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## జర్నలిస్టుల పక్షపాతి సీఎం కేసీఆర్: ఎంపీపీ కొక్కుల కీర్తి



కోహెడ,సెప్టెంబర్ 21,(మనం న్యూస్)ః సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని కోహెడ ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నూతనంగా ర్పాటైన ప్రెస్‌క్లబ్-కోహెడ (రి.నెం.640/2019) సభ్యులు ఎంపీపీ కీర్తిని కలిసి శాలువతో సన్మానం చేసారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి ప్రెస్‌క్లబ్-కోహెడ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలియజేసారు. ఆనంతరం ప్రెస్‌క్లబ్-కోహెడ అధ్యక్షుడు తలారి అశోక్‌ను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కీర్తి మాట్లాడుతూ ప్రతి రోజు నిర్విరామంగా ఎండనక, వాననక కష్టపడుతూ సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు ముందున్నారని ఆమె తెలిపారు. ఒకరిని మించి ఒకరు పోటీ పడి వార్తలను సేకరించడంలో, సేకరించిన వార్తలను తమదైన శైలిలో ప్రచురించడంలో జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని మర్చిపోతున్నారని అన్నారు. జర్నలిస్టులు తమ కుటుంబాన్ని పరిరక్షించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టుల పక్షపాతి అన్నారు. జర్నలిస్టులందరూ ఐకమత్యంగా ఉండి క్లబ్ అభివృద్ధికి తోడ్పడలన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి ప్రకాష్, ఉపాధ్యక్షులు మంద రమేశ్, పొన్నాల సంజీవ్, సహాయ కార్యదర్శి పొన్నాల రవీందర్, మీడియా కన్వీనర్ వేల్పుల శామ్యూల్, కార్యవర్గ సభ్యుడు చిట్యాల శ్రీకాంత్, తదితరులున్నారు.

## సీఎంఆర్‌ఎఫ్

# చెక్కుల పంపిణీ



కొండపాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః కొండపాక మండలం బందారం గ్రామానికి చెందిన బోడబోయిన ఐలయ్యకు రూ. 1, 20, 000, నిమ్మ రాజిరెడ్డికి రూ. 60 వేలు, చెప్యాల జ్యోతికి రూ. 20 వేలు, గడ్డం పూజకు రూ.15 వేలు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను రైతుబంధు మండల కో ఆర్డినేటర్ దుర్గయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదకుటుంబాలచెందిన వారు రోగాల బారిన పడి అత్యధిక ఖర్చులు మోయలేని వారికి సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపుతుందన్నారు. అనారోగ్యానికి గురైనప్పటికి అధిక ఖర్చులు మోయలేని సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది.



## ప్రశాంత వాతావరణంలో

## పండుగలు జరుపుకోవాలి

### సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి



సిద్దిపేట అర్బన్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణలో పండుగలు జరుపుకోవాలని సిద్దిపేట ఏసిపి సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం సిద్దిపేట ఏసిపి కార్యాలయంలో పట్టణంలోని ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం సందర్భంగా మిలాద్ ఉన్ నబీ ర్యాలీని ఒకటవ తేదీ నాడు జరుపుకుంటామని ముస్లింల ప్రతినిధులు ఒప్పుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. శాంతి సౌభ్రాతృత్వం సామరస్యానికిసూచకంగా అన్ని మతాల వారు కలిసి ఐక్యంగా పండుగలు జరుపుకోవడం సిద్దిపేట గొప్పతన్నమన్నారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పండుగలు జరుపుకోవడం మంచి సంస్కృతి అన్నారు. పోలీస్ శాఖ వారి సలహాలు, సూచనలు పాటించి ప్రశాంతమైన వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలన్నారు. సోషల్‌మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దని, ఏదైనా సమాచారం ఉంటే డయల్100కు కాల్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో తంజీమ్ ప్రెసిడెంట్ నయ్యర్ పటేల్, వహీద్ ఖాన్, షాహిద్ ఖాన్, సర్వర్, గౌస్ మొయినొద్దీన్, సమీరుద్దీన్, కరీమ్, కౌన్సిలర్లు వజీర్, మోయిజ్, అత్తర్ పటేల్, హర్షద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగ పోటీలకు

## ఎంపికైన ఆకునూరు విద్యార్థులు



కొండపాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు చేర్యాల మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. ఐలయ్య, ఎస్ఎంసి ఛైర్మన్ కోతి దాసులు తెలిపారు. సెప్టెంబర్ 22, 23, 24 తేదీల్లో రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు విద్యార్థులు వల్లాల శిరీష (9వ తరగతి), జనగామ అమూల్య (9వ తరగతి), పిరమిడ్ స్పిరిచ్యువల్ సెంటర్ ఖడ్తాల్ హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారని తెలిపారు. పీఈటి ఎం కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి

### బొప్పాపూర్-ఆకారం రోడ్డుకు రూ.1.20 కోట్లు మంజూరు

### హర్షం వ్యక్తం చేసిన బీజేపి నాయకులు

దుబ్బాక టౌన్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు కృషి చేస్తున్నారని, గత కొన్ని సంవత్సరాలుగా మరమ్మత్తుకు నోచుకోని రోడ్లను గెలిచిన రెండేండ్లలోనే రోడ్లకు మహర్దశ వచ్చిందని బీజేపి నాయకులు అన్నారు. గురువారం రోజున భూంపల్లి అక్బర్‌పేట మండలం బొప్పాపూర్ గ్రామానికి చెందిన బీజేపి నాయకులు విలేకర్లతో మాట్లాడుతూ తొమ్మిదేళ్లల్లో రెండుసార్లు ఎంపిగా ఉన్న ప్రభాకర్‌రెడ్డి ఏనాడు కూడా దుబ్బాక అభివృద్ధిపై దృష్టి సారించలేదని, నేడు ఎమ్మెల్యే దుబ్బాక నియోజకవర్గ రోడ్ల గురించి అసెంబ్లీలో గళమెత్తి నిధులు మంజూరు చేయించి రోడ్లను బాగు చేయిస్తుంటే తానే చేసానని గొప్పలు చెప్పుకోడం సిగ్గుచేటన్నారు. కొంతమంది పనిగట్టుకొని ఎమ్మెల్యే చేసిన పనులను ఎంపి చేస్తున్నట్లుగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని, బొప్పాపూర్ నుండి ఆకారానికి రూ.1.20 కోట్లతో బిటి రోడ్డును ఎమ్మెల్యే మంజూరు చేస్తే ఎంపి మం జూరు చేయించాడని పాలాభిషేకం చేయడం సిగ్గుచేటన్నారు. ఇన్నేళ్లుగా దుబ్బా కఅభివృద్ధిపై దృష్టి సారించని వ్యక్తి నేడు ఎదో తానే చేస్తున్నట్టుగా ప్జలను తప్పు దోవ పట్టిస్తున్నాడని, నియోజకవర్గ అభివృద్ధి ఎవరు చేస్తున్నారో ప్రజలందరికీ తెలుసన్నారు.ఎమ్మెల్యే తన సొంత నిధులతో రోడ్ల మరమ్మత్తు చేపడుతున్నాడన్నారు. ఎన్నో ఏండ్లు అధికారంలో ఉన్నా అభివృద్ధి జరగని దుబ్బాక నియోజకవర్గంలో గెలిచిన రెండున్నరేండ్లలోనే దుబ్బాక నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు అనవసర విమర్శలు మానుకోవాని, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక పనిగట్టుకొని వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని, ఇది సమంజసం కాదన్నారు.



నియోజకవర్గ అభివృద్ధికి కలిసి కావాలే తప్ప చేస్తున్న పనులకు ఆటంకాలు కలిగించవద్దన్నారు. ఎవరెన్ని ఆటంకాలు కలిగించినా అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే రాజీపడబోరన్నారు. మరోమారు రానున్న ఎన్నికల్లో రఘునందన్‌రావు గెలవడం తథ్యమని, దుబ్బాక నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పరచడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అరిగె కృష్ణ, బీజేవైయం అసెంబ్లీ కన్వీనర్ మాధవనేని భాను ప్రసాద్, బూత్ అధ్యక్షులు పర్స శ్రీను, నాయకులు అరిగె ఆంజనేయులు, రాగుల నారా గౌడ్, అంజా గౌడ్, గవ్వల చంద్రయ్య , శ్రీనివాస్, పర్స భూషణం, రాగుల బాలనర్సాగౌడ్, పర్శరాములు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### సెప్టెంబర్ 28 నుండి సమ్మెకు పిలుపు



కొండపాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించి పెంచిన వేతనాలు వెంటనే చెల్లించాలని పెండింగ్ బిల్లులు తక్షణమే ఇవ్వాలని సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ మేరకు వాటిని వెంటనే అమలు చేయాని డిమాడ్ చేస్తూ గురువారం ఎంఈఓ కార్యాలయంలో సమ్మె నోటీస్ అదించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి ఇంద్రారెడ్డి జూలై 15వ తేదీన చెప్పిన మాటలు రాష్ట్ర నాయకత్వంలో ఇచ్చిన హామీలు నేటికీ అమలుకాకపోవడం శోచనీయమన్నారు. పెండింగ్ బిల్లులు మూడు నాలుగు నెలల నుండి ఇవ్వకపోవడంతో కార్మికులకు లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఇబ్బదులకు గురవుతున్నారన్నారు. కార్మికులకు రూ. 3 వేలు ఇస్తామని ప్రకటించి నేటికీ మూడు నెలలు కావస్తున్నా అమలు కాకపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. బిలుల్లను కార్మికుల ఖాతాలో రూ. 3 వేలు జమ చేయాలని డిమాండ్ చేశారు. కొత్త మెనూ పెట్టాలని చెప్పడం తప్ప దానికి బడ్జెట్ కేటాయించకపోవడం బాధాకరమన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల సస్యలు పరిష్కరించకపోతే ఈనెల 28 నుండి నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండ అధ్యక్ష కార్యదర్శి బాల్‌నర్సయ్య, నీలాడ్డె, నాయకులు గజ్వేల్ లక్ష్మి, కొమ్ము పద్మ, గిరిజ, జి. కృష్ణ, కవిత, మల్లవ్వ, యాదవ్వ, నాగలక్ష్మి, రమేష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాలమాకులలో

## సామూహిక శ్రీమంతాలు

నంగునూరు, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల అంగన్‌వాడి కేంద్రం – 2లో సామూహిక శ్రీమంతాలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏసిడిపిఓ రమ పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పౌష్టికాహారాన్ని తీసుకున్నట్లయితే పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా, బలంగాపుడుతారన్నారు. కావున గర్భిణీ స్త్రీలు తప్పతనిసరిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప, అంగన్‌వాడి ఈచర్లు రజిత, నర్సవ్వ, విఓ లీడర్లు గంగవ్వ, స్వప్న, లక్ష్మితోపాటు తదితరులు పాల్గొన్నారు.



## సడక్‌బంద్‌ను జయప్రదం చేయండి

### జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డి



కొండపాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్ సాధనకై ఈనెల 29న జరిగే సడక్ బంద్‌ను విజయవంతం చేయాలని జేఏసి కో ఛైర్మన్ పూర్మ ఆగంరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలోని జేఏసి కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, ధూల్మిట్ట మండలాలను కలిపి చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవ్సరాలుగా అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం కనీసం ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరికను ఆకాంక్షను నెరవేర్చకరపోవడంతో ఈనెల 29న సడక్ బంద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కొమురవెల్లి మండల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై మర్రిముచ్చాల గ్రామ హైవే సెంటర్ వద్ద మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈస మావేశంలో రాంసాగర్ సర్పంచ్ తాడూరి రవిందర్, జేఏసి నియోజకవర్గ నాయకులు అందె అశోక్, జేఏసి మండల కన్వీనర్ పబ్బోజు రాములు చారి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, సనాది భాస్కర్, లింగంపల్లి కనకరాజు, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బూరుగు సత్తయ్యగౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## అనుమానస్పదంగా బాలిక మృతి

కొండపాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః కుకునూరుపల్లి మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన 14 సంవత్సరాల బాఇక అనుమానస్పదంగా మృతి చెందినట్లు కుకునూరుపల్లి ఎస్ఐ పుష్పరాజ్ తెలిపారు. చిన్నకిష్టాపూర్ గ్రామానికి చెందిన బాలిక నిన్నటి నుండి కనిపించడం లేదని, నేడు కుకునూరుపల్లి నుండి చిన్న కిష్టాపూర్ వెళ్లే రోడ్డు పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ వద్ద ఉన్న చెరువులో శవమై తేలినట్లు తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు శవాన్ని వెలికి తీసి సిద్దిపేట ఆసుపత్రికి తరలించామన్నారు. బాలిక మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందన్నారు.

# చేర్యాలను రెవెన్యూ డివిజన్ చేయాలి

### మంత్రి హరీష్‌రావుకు మాజీ ఎమ్మెల్సీ నాగపురి వినతి

చేర్యాల, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే నాగపురి రాజలింగం, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌క ఉమార్‌లు మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందించారు. చేర్యాల రెవెన్యూ డివిజణ ఏర్పాటుకై నాలుగు మండలాల ప్రజలు ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉన్న జిల్లా మంత్రి హరీష్‌రావును కలిసి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకై చర్చించడం జరిగిందన్నారు. జనగామ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లా పరిధిలో ఉన్న నాలుగు మండలాలు ఉన్నందున ప్రస్తుతం ఇబ్బందుల గురించి వారికి విన్నవించడం జరిగిందన్నారు. కొమురవెల్లి మండలాలు సిద్దిపేట రెవెన్యూ డివిజన్‌కు , దూల్మిట్ట, మద్దూరు మంలాలు హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ కేంద్రంకు వెల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ సంబంధిత కార్యాలయం గజ్వేల్‌కు కేటాయించడంతో సుమారు 50 కి.మీ.ల దూరం ప్రయాణించాల్సి వస్తుందన్నారు. రానురాను ఈ ప్రాంతం ఉనికిని కోటల్పోయే ప్రమాదం ఉందని, మా ప్రాంత ప్రజల ఆశాయం నెరవేర్చే దిశగా సీఎంకేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే చేర్యాల రెవెన్యూ డివిజన్ ప్రకటించే



వరకు కృషి చేయాలని మంత్రిని కోరగా ఆయన ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.

# చేర్యాల ఎంఈఓను సస్పెండ్ ఏయాలి




చేర్యాల, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః చేర్యాల మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు విద్యాసంస్థలకు సంబంధించిన 2005 సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారాన్ని ఇవ్వకుండా విద్యా

**-విద్యాసంస్థలతో కుమ్మక్కై ఎలాంటి వసతులు లేకున్నా పట్టించుకోని వైనం**

**-ఏఐఎస్‌బి ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు నిరసన**

సంస్థలతో కుమ్మక్కై ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఎంఈఓ నర్సింహారెడ్డిని విధుల నుండి తొలగించాలని ఎంఈఓ కార్యాలయం ముందు ఏఐఎస్‌బి జిల్లా అధ్యక్షులు పుల్లని వేణు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జూలై నెలలో 2005లో స.హ.చ. కింద పాఠశాలకు సంబంధించిన బస్సుల ఫిట్‌నెస్, డ్రైవర్ల అర్హత, పాఠశాలలోని ఉపాధ్యాయ అర్హతలు, పాఠశాల విస్తీర్ణం, ఫైర్‌సేఫ్టీ వంటి అంశాలపై పూర్తి సమాచారం ఇవ్వాలని స.హ.చ. ద్వారా కోరామన్నారు. స్థానిక ఎంఈఓ రెండునెలలు కావస్తున్నా ఇంత వరకు సమాచారం ఇవ్వకుండా పాఠశాలలతో కుమ్మక్కై తగిన వస్తువు లేకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్నా పట్టించుకోవడం లేదని, దీనిపై డిఈఓ చర్యలు తీసుకొని ఎంఈఓను విధుల నుండి సస్పెండ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వెల్ది సాయికిరణ్‌రెడ్డి, నాగపురి స్వామి, సందీప్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ గ్రామశాఖ అధ్యక్షుడిని పరామర్శించిన సోలిపేట



దుబ్బాక, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గం అక్బర్‌పేట భూంపల్లి మండలం చౌదర్‌పల్లికి చెందిన బిఆర్ఎస్ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మన్నె దుబ్బరాజంకు కంటి ఆపరేషన్ అయిన విషయం తెలుసుకొని వారిని బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్‌రెడ్డి గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ కుమార్, మాజీ సర్పంచ్ రామానుజం, గ్రామశాఖ అధ్యక్షులు అచ్చంగారి నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు లచ్చోల్ల స్వామి, పెంటి కిషన్, మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మొగి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలి

### వ్యవసాయ అధికారి మల్లేశం

మిరుదొడ్డి, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః వరిలో సోకే మొగి పురుగును ఉర్తించి పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి మల్లేశం రైతులకు సూచించారు. మిరుదొడ్డి మండల పరిధిలోని బెంద్రం తిరుమల్‌రెడ్డి, బెంద్రం జన్నారెడ్డి, నంద్యాల దయాకర్‌రెడ్డి రైతుల పంట పొలాలను ఆయన గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వరిలో మొగి పురుగు నివారణకు ఎకరానికి 4 కిలోల క్లోరంత్రనిలిఫ్లోర్ గుళికలు లేదా కార్టాప్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రాములు లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాని సూచించారు. అలాగే జింక్ లోపం కూడా గమనించడం జరిగిందని, జింక్ లోపానికి జింక్ సల్ఫేర్ 1 గ్రా/లీటర్ నీటికి కలిపి వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

### సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాగుల సాయి మృతి చెందిన వషయం విధితమే. గురువారం విషయం తెలుసుకున్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్ వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.20 వేల ఆర్ధిక సహాయం అందించారు. వారి కుటుంబాన్ని మనోధైర్యం కోల్పోవద్దని, అండగా తామంతా ఉంటామని భరోసానిచ్చారు. అదేవిధంగా మండల పరిధిలోని తన స్నేహితులు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబానికి రూ. 28 వేలు తోటి స్నేహితులు అదించారు. వారితోపాటు మండల కో ఆప్షన్ సభ్యులు ఎక్బాల్ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు బింగి మల్లేశం, బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి చెక్కల పరమేశ్వర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధితో ఆర్థిక భరోసా

**-మహిళా ఆరోగ్య కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి**

**-శిక్షణ పూర్తయిన వారికి కుట్టుమిషన్‌లు**

**-మున్సిపల్ ఛైర్మన్ కడవేర్గు మంజుల**

సిద్దిపేట రూరల్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలని మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. పట్టణంలోని 2, 31వ వార్డులో కమీషనర్ సంపత్‌కుమార్, వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజుతో కలిసి ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిభిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు పిఆర్‌యుడి సహకారంతో పట్టణంలోని 18 - 40 సంవత్సరాల వయసున్న మహిళలకు ఉచిత శిక్షణ శిభిరాన్ని చేపట్టి హరీష్‌రావు చేతుల మీదుగా కుట్టు మిషన్‌లను అందించడం జరుగుతుందన్నారు. మహిళలు ఒక నెల రోజులు కష్టపడి శ్రద్ధతో నేర్చుకుంటే ఇంటి వద్దనే ఉపాధి పొందవచ్చన్నారు. పట్టణంలోని అన్ని వార్డులలో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. మహిళల ఆరోగ్యం కోసం ఇందిరమ్మ కాలనీ, కాళ్లకుంట కాలనీలో ఆరోగ్య మహిళా సెంటర్‌ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పూర్తిగా మహిళలే ఆసుపత్రిలో ఉంటారన్నారు. ప్రతి రోజు 50 మందితో శిక్షణను అందించి డిజైన్‌లు నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణలో బయోమెట్రిక్ అటెండెన్స్,



భోజన వసతి కల్పించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాయిని చంద్రం, బిఆర్‌ఎస్ నాయకులు రాజు, మాజీ కౌన్సిలర్ నర్సింలు, మెప్మా అధికారులు సాయికృష్ణ, రమ్య, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మహత్యలు పరిష్కారం కాదు

**-వేణు కుటుంబానికి అండగా ఉంటాం**

**-టియుడబ్ల్యూజే నేత విరాహత్ అలీ**

గజ్వేల్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ఃప్రతి మనిషికి సమస్యలు అనేవి సహజమని, మనోధైర్యంతో వాటిని పరిష్కరించుకోవాల్సి తప్ప ఆత్మహత్యలు మార్గం కాదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విరాహత్ అలీ అన్నారు. ఇటీవల గజ్వేల్ పట్టణంలో అప్పుల వేధింపులు భరించలేక ఆత్మహత్య చేసుకున్న వేణు మాధవ్ కుటుంబాన్ని గురువారం రోజున ఆయన పరామర్శించి, గజ్వేల్ ప్రెస్‌క్లబ్, నియోజకవర్గ జర్నలిస్టుల నుండి పోగు చేసిన లక్ష 95 వేల ఆర్థిక సహాయం వేణు మాధవ్ భార్యకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జర్నలిస్టు తమ యూనియన్ క్రియాశీలక సభ్యుడు వేణు మాధవ్ అకాల మృతిని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. వేణు కుటుంబానికి తమ సంఘం అండగా నిలబడి అన్ని విధాలా చేయూతనందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు కె. రంగాచారి, జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్, జిల్ల కార్యదర్శి కృష్ణ, గజ్వేల్ జర్నలిస్టు కాలనీ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎన్నెల్లి సురేందర్,గిరి, ఘధురెడ్డి పాల్గొన్నారు.

## రుద్రారం నుండి బీజేపిలో చేరిన ఆయా పార్టీల నాయకులు

**పార్టీ కండువా కప్పి బీజేపిలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



మిరుదొడ్డి, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండలం రుద్రారం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పడాల సతీష్, నర్సుగారి స్వామి, పడాల కర్ణాకర్‌లు గురువారం దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో మల్లన్నగారి బిక్షపతి పిలుపు మేరకు బీజేపి పార్టీలో చేరారు. దశాబ్ధాలుగా వెనుకబడ్డ దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు చొరవ అభినందనీయమని, వారి వెంట దుబ్బాక నియోజకవర్గ ప్రజలు ఉన్నారని, రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో భారీ మెజార్టీతో ఎమ్మెల్యే రఘుంనందన్‌రావును గెలిపించుకుంటునామన్నారు. ఈ కార్యక్రమంలో నవీన్‌రావు, జల శ్రీకాంత్, వంజరి శ్రీకాంత్, పడాల బక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైన ఇటిక్యాల విద్యార్థులు

గజ్వేల్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః సిద్దిపేటలో నిర్వహించిన యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి యోగాసన పోటీలలో ఆర్టిస్టిక్ సింగిల్ అండర్ 14 విభాగంలో కె. నికిత్ మొదటి స్థానం, రిథమిక్ పెయిర్ అండర్ 14 విభాగంలో కె. చర్మిత, పి. అర్చనలు మొదటి స్థానంలో నిలిచారు. వీరుఈనెల 22, 23, 24 తేదీలలో హైదరాబాద్‌లోని కడ్తాల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి యోగాసన స్పోర్ట్స్ పోటీల్లో పాలొగారు. అదేవిధంగా జగదేవపూర్‌లో జరిగిన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి ఎంపికలో కూడా ఇటిక్యాల విద్యార్థులు తమ సత్తా చాటారు. వాలీబాల్ అండట్ 17 విభాగంలో ఇద్దరు బాలికలు, ఒక బాలురు, ఖోఖో అండర్ 14 విభాగంలో ముగ్గురు బాలికలు, ముగ్గురు బాలురు జిల్లా స్థాయిలో ఎంపిక కావడం జరిగింది. వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు రజనిని పాఠశాల హెచ్‌ఎం మాధవరెడ్డి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## ఏడుపాయలకు వంద కోట్ల మంజూరు పెద్ద డ్రామా

**బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు**

**బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్**

పాపన్నపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః ఏడుపాయల దేవస్థానానికి వంద కోట్లు మంజూరు ఒక పెద్ద డ్రామా అని, అమ్మవారి బంగారం ఈఓ ఇంట్లో దాచుకున్నాడన్న ఆరోపణలను డైవర్ట్ చేయడానికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిందని ఆరోపించారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఏడుపాయల ఈఓ దోపిడీ వెనుక ఎమ్మెల్యే భర్త దేవేంఏదర్‌రెడ్డి హస్తం ఉందని ఆరోపించారు. అందుకే ఈఓను సస్పెండ్‌చ ఏయకుండా ఎండోమెంట్ అధికారులపై ఒత్తిడి తెచ్చి చాకరిమెట్లకు బదిలీ చేయించారని, ఆరు నెలల తర్వాత మళ్లీ ఏడుపాయలకు తెప్పించుకుంటారని, కేవలం ఏడుపాలయ దేవస్థానం ఆదాయాన్ని దోచుకోవడానికి ఎమ్మెల్యే, ఆమె భర్త ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి ఈఓ సార శ్రీనివాస్‌ను కాపాడుతున్నారన్నారు. బలమైన ఆధారాలున్నా సస్పెండ్ చేయకుండా బదిలీ చేయించడం ఎమ్మెల్యే ఆమె భర్త దేవేందర్‌రెడ్డి పతనానికి నాంది అన్నారు. సొంత పార్టీ నేతలే ఎమ్మెల్యే భర్త దేదేందర్‌రెడ్డి అవినీతి చేశాడని పసుపు బట్టలతో మంజీరా నదిలో మునిగి దుర్గామాతపై ప్రమాణం చేయడం పట్ల దేవేందర్‌రెడ్డి సిగ్గుపడాలన్నారు. ఆధారాలతో వంద కోట్లు అని వందల సార్లు డబ్బా కొట్టుకునే ఎమ్మెల్యే వంద కోట్లు గత ఏడాది ప్రకటించారని, ఇప్పుడు కూడా ప్రజల్ని మభ్య పెట్టడానికే వంద కోట్లు అనే అంశం మళ్లీ తెరమీదకు తెస్తున్నారన్నారు. వనదుర్గామాత భక్తుల్ని తప్పు దోవ పట్టించి ఈఓను కాపాడాలరని దుయ్యబట్టారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని ఇంటిక్యాల గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వీధులు, ఇంటి పరిసరాలు పరిశీలించి చెత్తాచెదారం, మురికి కాలువలు, గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. నీటి గోళాల్లో లార్వా ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి సిబ్బంది జితేందర్‌రెడ్డి, దీవెన సిస్టర్ పంచాయతీ సెక్రటరీ సత్యనారాయణ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ

**చిలుకూరి బాల్‌రెడ్డి ట్రస్టు ఛైర్మన్ చిలుకూరి మధుసూదన్‌రెడ్డి**



జగదేవ్‌పూర్, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామంలోని మస్కూరి నర్సయ్య గత ఐదు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. చిలుకూరి బాల్‌రెడ్డి ట్రస్టు ఛైర్మన్ చిలుకూరి మధుసూదన్‌రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు, 50 కిలోల బియ్యం అందజేశారు. వీరితోపాటు ఇటిక్యాల సుధాకర్‌రెడ్డి, రిపోర్టర్ జహంగీర్, బోయిని పుల్లయ్య, మ్యాడమైన సిద్ధులు, యాట మల్లయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి రైతుసేవా సహకార సంఘం రైస్‌మిల్ లీజు వేలం రూ.27.60 లక్షలు



పాపన్నపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్‌: మండలంలోని కొత్తపల్లి రైతుసేవా సహకార సంఘం లిమిటెడ్‌కు సంబంధించిన రెండు మెఇట్రక్ టన్నుల సామర్థ్యం గల రైస్‌మిల్లును గురువారం సొసైటీ కార్యాలయంలో లీజుకు ఇవ్వానికి సొసైటీ బాధ్యులు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంప ఆటలో 11 మంది పాల్గొనగా అన్నారం గ్రామానికి చెందిన వీరేశం అత్యధికంగా సంవత్సరానికి రూ.27 లక్షల 60 వేలకు దక్కించుకున్నారు. కాగా తర్వాతి రెండు సంవత్సరాలకు వరుసగా 10 శాతం చొప్పున అదనంగా డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని అధికారులు తెలియజేశారు. లీజు నిబంధనలకు లోబడి డబ్బులు చెల్లించాలని, చట్టవ్యతిరేక పనులు చేపట్టినట్లయితే ఎలాంటి కారణాలు చూపకుండానే లీజు రద్దు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు త్యార్ల రమేష్, ముఖ్య కార్యనిర్వహణాధికారి జి. రవి, డైరెక్టరుల పాల్గొన్నారు

## అనారోగ్యానికి గురైన కాంగ్రెస్ నాయకులు పరామర్శించిన కాట శ్రీనివాస్ గౌడ్



జిన్నారం, సెప్టెంబర్, 21, మనం న్యూస్‌: జిన్నారం మండలం గడ్డపోతారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు చంద్రయ్య, రాంచందర్ పక్షవాతంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి గురువారం పరామర్శించి ధైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని అదే



గ్రామానికి చెదిన బాలు అనే యువకుడికి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కావడంతో వారి నివాసికి వెళ్లి పరామర్శించి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె కృష్ణ, ఎంపిటిసి జనాభాయి, అసెంబ్లీ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మహేష్, జిన్నారం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేందర్ నాయకులు లక్ష్మణ్, కర్ణాకర్, అర్జున్, రాజు, సాయి, శ్రీనివాస్, రాములు ఇపాల్గొన్నారు.

# సంగారెడ్డిలో బీజేపి ఆధ్వర్యంలో 24 గంటల ఉపవాస దీక్ష



సంగారెడ్డి, సెప్టెంబర్, 21, మనం న్యూస్‌:బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బీజేపి ఆద్వర్యంలో గురువారం సంగారెడ్డి పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద నటరాజ థియేటర్ వద్ద 24 గంటల ఉపవాస దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్ష కార్యక్రమాన్ని బీజేపి నియోజకవర్గ ఇంచార్జ్ రాజేశ్వర్‌రావు దేశ్‌పాండే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి మున్సిపాలిటీకి ఇప్పటి వరకు డంపింగ్‌యార్డు లేదని, డంపింగ్‌యార్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురొకంటున్నారని మండిపడ్డారు. సీఎంకే సీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పేద ప్రజలకు ఇండ్లు పట్టాలిచ్చిన పేద ప్రజలకు ఇంకా ఇండ్లు పొజీషన్ చూపించలేదని, దళితబంధు, డబుల్ బెడ్‌రూమ్, గృహలక్ష్మి వంటి పథకాలు వెంటనే అమలు చేయాలన్నారు. పటట్ణంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే గతంలో ఉన్న ఎమ్మెల్యేలు ఇద్దరు సంగారెడ్డిని అభివృద్ధి చేయకుండా రాజకీయంచ ఏస్తూ పబ్బం గడుపుతున్నారన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే 40 వేల ప్లాట్‌లను అందిస్తామని పట్టాలను ఇచ్చి పొజీషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో హామీలు ఇచ్చి అందుబాటులో తేన్నారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ ఎమ్మెల్యేగా ప్రజల్లో ఉన్నా కూఆ ఎలాంటి



అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కార్యకక్రమంలో పోచారం రాములు, పవన్ ముదిరాజ్, మందుల నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కూలం పేరుతో దూషిస్తే అట్రాసిటీ కేసులు నమోదు




## జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సిద్దిపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్ ప్రతినిధిః బహిరంగ ప్రదేశాల్లో ఎస్సీ ఎస్టీలను కులం పేరుతో దూషిస్తూ అవమానిస్తే ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం శిక్షార్హులవుతారని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. గురువారం జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధ్వర్యంలో కలెక్టర్ అధ్యక్షతన ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో కులం పేరుతో దూషిస్తే అట్రాసిటీ కేసు వర్తిస్తుందని సుప్రీంకోర్టు ధర్మాసనం తెలియజేసిందన్నారు. ఇలాంటి చర్యలను రూపుమాపడానికి జిల్లా మొత్తం 6 నెలల షెడ్యూల్‌ను ప్రతి నెల చివరి రోజున స్థానిక ఆర్డీఓ, ఏసిపిలు కలిసి రూపొందించిన గ్రామాల్లో సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశాలు దళిత వాడలో కాకుండా గ్రామ పంచాయతీల్లో నిర్వహించాలని తెలిపారు. బాధితులకు అందాల్సిన నష్టపరిహారాలను, పెండింగ్‌లో ఉన్న ప్రతి ఒక్కరికి వేగంగా అందేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సిపి శ్వేత మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలను ఎవరైనా అవమానపరిస్తే దగ్గరలోని పోలీస స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సరైన న్యాయం జరగకపోతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓలు బన్సీలాల్, బెన్‌షాలెమ్, సిపిలు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

## నివాళులర్పించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



పటాన్‌చెరు, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని బాపూజీ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మూడు తరాల పాటు అలుపెరుగని పోరాటం చేసిన మహక్షన్నత వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు.జాతికి ఆయన చేసినస ఏవలు మరువలేనివన్నారు. బాపూజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ ఛైర్మన్ ప్రభాకర్, ఏఎంసి ఛైర్మన్ విజయ్‌కుమార్, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, ఏఎంసి డైరెక్టర్ అశోక్, పద్మశాలి సంఘం ఛైర్మన్ రాజమల్లయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కాదు సస్పెండ్ చేయాలి

## -హిందూ సంఘాల వినతి



పాపన్నపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః బంగారం చోరీ చేశాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఈఓ సార శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని హిందూ సంఘాల నాయకులు ఏడుపాయల అధికారులకు వినతిపత్రాన్ని అందించారు. గురువారం ఏడుపాలయ దేవస్థానానికి వచిప్చసిన బంజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరామ్ అమ్మవారిని దర్శించుకున్న అనంతరం అక్కడే సిబ్బందికి వినతిపత్రం అందిం చారు. ఛైర్మన్ లేకపోవడంతో సిబ్బందికి వినతిపత్రం అందించి ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా బంగారం ఇంట్లో దాచుకున్నాడన్న బలమైన ఆధారాలున్నా ఈఓను సస్పెండ్ చేయకుండా బదిలీ చేయడం సరికాదన్నారు. ఆయన వెంట విహెచ్‌పి మెదక్ జిల్లా అధ్యక్షులు పబ్బతి సత్యనారాయణ బజరంగ్‌దళ్ పాపన్నపేట మండలం అధ్యక్షులు బోల కృష్ణ ముదిరాజ్, యాదా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లో రూ.400 కోట్లు జమ



## -రైతులు రుణాల రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ రాజర్షి షా

పాపన్నపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తాజాగా 78 వేల మంది రైతుల ఖాతాల్లో 400 కోట్ల నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఈనెల 28వ తేదీన రుణమాఫీలో లబ్ధి పొందిన రతైఉల రుణాలను రెన్యువల్ చేసి రైతులకు నగదు రూపేనా డబ్బులు అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి ఆయా మండలాల వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు, బ్యాంక్ అధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 51 శాంత మంది రైతులకు తమ రుణాలను రెన్యువల్ చేసుకున్నారని, 49 శాతం మంది రైతులు ఈనెల 28 వరకు రెన్యువల్ చేసుకొనిత్వరగా డబ్బులు పొందేలా బ్యాంకు అధికారులు వ్యవసాయ శాఖ విస్తర ణ అధికారుల సమన్వయంతో పని చేయాలన్నారు.

రుణాలు రెన్యువల్ చేసేలా చూడాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన కల్పించి జిల్లాకు కేటాయించిన లక్షా ్యన్ని చేరుకోవాలన్నారు.

# అల్లాదుర్గం హైవేపై జర్నలిస్టుల రాస్తారోకో ధర్నా

## -అల్లాదుర్గం జర్నలిస్టు దాడి బాధాకరం

## -ఎంపిపి అనిల్‌రెడ్డిని అరెస్ట్ చేయాలని డిమాండ్

## -మెదక్ జిల్లా జర్నలిస్టు నాయకులు



మెదక్/పాపన్నపేట, సెప్టెంబర్, 21, మనం న్యూస్ః జిల్లా పరిధిలోని అలా ్లదుర్గంలో ఓ దినపత్రికలో పని చేస్తున్న విలేకరి వీరేందర్‌పై దాడి చేసిన ఎంపిపి ని అరెస్ట్ చేయాలని డిఆండ్ చేస్తూ టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల నిరసన ర్యాలీ వర్షంలో హోరెత్తింది. గురువారం ఉదయం అల్లాదుర్గం ఐబి నుండి ఎంఆర్‌ఓ కార్యాలయం వరకు ర్యాలీలో నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాదుర్గం హైవే పై పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజేఏ ఐజేయు జిల్లా అధ్యక్షులు శంకర్ దయశ్‌చారి మాట్లాడుతూ జర్నలిస్టు వీరేం దర్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎంపిపి అనిల్‌రెడ్డిని అరెస్ట్ చేయా లని డిమాండ్ చేశారు. జర్నలిస్టుగా పని చేసిన ఎమ్మెల్యే నియోజకవర్గంలో జర్నలిస్టుపై దాడిని ఖండించకపోవడం సిగ్గుచేటన్నారు. అవసరమైతే ఉద్యమాన్ని జిల్లా, రాష్ట్ర స్థాయిలో తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దాడుల వ్యతిరేక కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు మిన్పూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమాలకు టియుడబ్ల్యూజేఏ నాయకత్వం ఎపుపడూ ముందుంటుందన్నారు. ఎంపిపి అనిల్‌రెడ్డి క్షమాపణ చెప్పకోతే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్‌కుమార్, ఐజేయు సభ్యులు బుక్క అశోక్, కోశాధికారి దేవరాజ్, ఆందోల్ తాలూకా అధ్యక్షులు భూమయ్య, రామాయంపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లేశంతోపాటు తదితరులు పాల్గొన్నారు.

